విశాఖపట్నం, ఫిబ్రవరి 25: ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓట్లు వెయ్యగలంటం అక్కడ పోలింగ్ కేంద్రాలన్నవి శాంతియుత పరిస్థితులు కొనసాగడానికి తగిన ఏర్పాట్లుచేయ బడుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. బి. లాల్ నేడిక్కడ తెలియజేశారు.

ఎన్నికల ఏర్పాట్లను గురించి శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్‌లతో చర్చించిన అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, గతంలో జరిగిన యిస్తుడు కూడా నిష్పక్షపాతమే వుండవని, ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛగా, న్యాయంగా జరుగుతాయని అయన చెప్పారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ నిర్దేశించిన స్వతంత్ర నియమావళి అమలులోనూ వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులలో సంఘాలు ఏర్పాటు చేయవలసిందని జిల్లా కలెక్టర్లను కోరడం జరిగిందని అయన తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణను, మార్చి 16వ తేదీన ఎన్నికలు జరిగిన తర్వాత బాలెట్ పెట్టెలు తీసుకుపోవడానికి ప్రభుత్వం 30 వేల వాహనాలను కిరాయికి తీసుకోగలదని శ్రీ లాల్ చెప్పారు. ప్రభుత్వం కిరాయికి తీసుకునే వాహనాల బాడుగను 10 నుంచి 18 శాతం వరకు పెంచడం జరిగిందని అయన వెల్లడించారు.

ఓటర్లకు చెందు టోలోటీటర్ల లోపు దూరంలో పోలింగ్ కేంద్రాలు ఉండేందుకు రాష్ట్రప్రభుత్వం సర్వవిధాల కృషి చేసిందని, పూరుమూల ప్రాంతాలు గిరిజన ప్రాంతాలలోమాత్రం ఈ దూరం హెచ్చు కావచ్చునని అయన తెలిపారు.

రాష్ట్రంలో ఏర్పాటవుతున్న మొత్తం 31 వేల పోలింగ్ కేంద్రాలలోనూ 6500 కేంద్రాలు మహిళలకు ప్రత్యేకించబడినవి, అంటే సంఖ్యలో పురుషులకు ప్రత్యేకించబడినవి సగం అని చెప్పారు. మిగిలిన 18వేల కేంద్రాలు ఉభయులకు ఓటు చేయడానికి వీలుంటవిగా ఉంటాయని అయన అన్నారు.

త్రివేంద్రం, ఫిబ్రవరి 25: శ్రీ టి. కె. కరోలకుమార్ అనే కేరళ కార్మికుడు(కూలీ) కేరళ శాసన సభకు కొట్టాయం మండల స్వతంత్రుడుగా పోటీ చేస్తున్నాడు. అయన కిందటిసారి కూడా పోటీచేసి డిపాజిట్ కోల్పోయాడు.

తనపై హత్యా ప్రయత్నం జరిగినట్లు ఆనందబాయ్ విర్యాదు

(స్వకీయ విలేకరి)

గుంటూరు, ఫిబ్రవరి 25: గత రాత్రి సుమారు 10 గంటలకు కాంగ్రెస్ సమావేశం పుర్తయిన తరువాత, నేను ఇంటికి వెళ్లగా, ఆ ఇంటిలో సుమారు 100 మంది వ్యక్తులు వున్నారని, తనను కొందరు దుర్వినియోగపరచి దవుర్జన్యయుతంగా ప్రవర్తించారని, జయటకు రానాలని ప్రయత్నిస్తుండగా, గుమ్మములో అడ్డముగా కొందరు నిలబడ్డారని, మరి కొంతమంది తన చుట్టూ, గుమికూడారని తనను హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నారనుకొని, ఎలాగో బయటపడి ప్రాణాలను రక్షించుకోగల్గానని సి. సి. సి. ఉపాధ్యక్షురాలు, రాష్ట్రమహిళాదళం శ్రీమతి టి. ఇ. ఎస్. ఆనందబాయ్ నేటి ఉదయం ఆంధ్ర పత్రిక విలేఖరితో చెప్పారు.

రాత్రి ఈ సంఘటన జరిగిన తరువాత స్థానిక పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. హనుమంతరావుతో చెప్పానని, తర్వాత జిల్లా పోలీస్ సూపరింటెండెంటుకు రిపోర్టు ద్వారా తెలియజేశానని అమె అన్నారు.

24 రాత్రి ఎన్నికల సమావేశముబరదని చెప్పి, ఒంటరిగా రిక్షాలో, హత్య చేయడానికి ప్రయత్నించారని పరోక్షంగా జనతా పార్టీకి మద్దతు ఇస్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకులే ప్రయత్నం చేశారని, వెంటనే రగు చిన్న గ్రేకొనాలని కోరుతూ శ్రీమతి ఆనందబాయ్ అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బారువా, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కేంద్ర మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు, విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు న్యాయశాఖామంత్రి శ్రీ అనిల్‌పాషాకు, పోలీస్ ఐ. జి., డి. ఐ. జి., ఎస్. ఎస్. పి. లకు నేటి ఉదయం టెలిగ్రామ్ అందిస్తానని అమె చెప్పారు

ఇందిరా సిదాంతాన్ని పర్గ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ ఎం. ఆంజనేయులు నేను శ్రీమతి ఆనందబాయ్ పరామర్శించుటకు వచ్చిన సందర్భంగా ఈ సంఘటన గూర్చి ఆంధ్రప్రత్రిక నిలేఖరి ప్రస్తావించగా, నేనేమీ చేయలేదు. ఉభయులు కలుసుకొన్నా, ప్రత్యేకంగానైనా ప్రవర్తించ వచ్చు చాలు. అంతకన్నా అధికంగా చెప్పలేను అని నిస్పృహయుత తెలిపారు.

జనతా పార్టీలో ఓట్ల సద్దుబాటువివాదాలు:నల్గురు కాంగ్రెసు ఎం పీల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: జనతాపార్టీలోని అంతర్భాగ పక్షాలకూ, ప్రజాతంత్ర కాంగ్రెసుకూ, ఒక ఉమ్మడి కార్యక్రమంపై అంగీకారం ఆనేది కుదరలేదని, వారి తాత్రయం అంతా ఏదో ఒక రకంగా అధికారం చేజిక్కించుకోవాలని మాత్రమే అని, నిన్న ఇక్కడ నలుగురు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు, ఒక ప్రకటనలో విమర్శించారు. శ్రీ సత్‌పాల్ కపూర్ శ్రీమతి అమరజిత్‌కపూర్, శ్రీ చౌదరి రణబీర్‌సింగ్, శ్రీ ప్రభ్యాన్‌పండోలు ఈ ప్రకటన చేశారు.

సీట్ల సర్దుబాటులను, జనతాపార్టీ, ప్రజాతంత్ర కాంగ్రెసు ఇప్పటికీ కుమ్ములాడుకోవటం బట్టి, భవిష్యత్తు ఎట్లాగుంటుందో తేటతెల్లం అవుతున్నదని, అట్టి, అవకాశవాదులే అధికారంలోకివస్తే దేశం ఏమవుతుందో ఊహించటం కూడా భయంకరంగా వుంటుందని, వారు పేర్కొన్నారు.

శ్రీ హెచ్.ఎన్. బహుగుణను ఆదివ్యక్తినిరోధకుడు, అల్లకల్లోలం కల్గించాడే కన్న, ఒక ప్రధాన ప్రతినిధి అని అభివర్ణిస్తూ అయిన త్యాగం, నిస్పృహకరమ. దేశగొటి స్థైర్యానికి రాజీనామా చేయవలసిన దని వారు అన్నారు.

అదే విధంగా అభ్యర్థుల ఎన్నికలను ఎన్నికయినంతకు నిలబెట్టిన బస్సుం లాంటి కాంగ్రెస్ సంఘం సభ్యులు శ్రీయుతులు మల్రెడ్డి రాయుడు, టి. ఎన్. రామకృష్ణ రావుడు, టి. ఆర్. లక్ష్మయ్య కాంగ్రెసుకు రాజీనామా యిచ్చారు.

పార్టీ ఫిరాయించిన వృద్ధులపై ముసలయ్య విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 25: కాంగ్రెస్ అధికారంలో వున్నందువల్ల జీవితంలో అనుభవించవలసిన కూడా లాభాలను పొందిన వారు ఇప్పుడు కాంగ్రెసును తమస్వార్థప్రయోజనాల కోసం విడిచి పెట్టారని, రాజకీయ జీవితంలో తాము వృద్ధులైనే రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనన్న విషయాన్ని వారు విస్మరిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజేపల్లి ముసలయ్య విమర్శించారు.

ఆదివారం నాడిక్కడ సమావేశంలోనివిడి పర్గాల ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సామాన్య ప్రజలను సరైన దిశలో నడిపించవలసిందిగా శ్రీ ముసలయ్య వారికి విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ ప్రజాళిను గురించి, ప్రధాన 20 సూత్రాల కార్యక్రమం గురించి వివరించవలసిందిగా కోరారు. (ప్రధాన ఆర్థిక కార్యక్రమం దళిత వర్గాలకు, ఒహిన వర్గాలకు సమర్పిస్తుని కలిగించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే వాస్తవ సైన్య ప్రజాస్వామ్య పద్ధతిలో ఏమీ లాగకుండా సమాన్య ప్రజలకు భద్రత అవసరమైనదని, అందుకే నారి ప్రాధాన్యాలు కాంగ్రెస్ పార్టీ నిస్తే పనిచేయగలదని అయన అన్నారు.

ఎం గ్యరాజామంత్రి శ్రీ కె. విజయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని సరైన మార్గములో ప్రజాస్వామ్యయుతమైన పద్ధతిలో నడిపించడానికి సత్సంబంధాలను పెంచే ప్రయత్నం వుండాలే కాంగ్రెస్ కోరుకుంటోందని అన్నారు. అయితే ప్రస్తుతం పిర్యాదిన ప్రధాన సమస్యలు ఎన్నికల్లో ఇందులో చేరుతైన ప్రతిపక్షమని అయన విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏర్పాటు చేసే కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆయనను ప్రధాని వర్గానికి విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్‌ను ఓటు వేయవలసిందిగా కూడా కోరారు.

కాంగ్రెస్‌ఎన్నికల ప్రచారకమిటీ అధ్యక్షుడు శ్రీ ప్రభాకరరెడ్డి తొలుత స్వాగతం చెప్పగా ప్రజాస్వామ్య వ్యవస్థ కలకాలమైన ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో కాంగ్రెస్ ప్రచార విభాగానికి సహకారం అవ్వ వలసిందిగా సభకు హాజరైన వివిధ వర్గాల ప్రతినిధులను కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల దురహంకారం వల్ల చేదుగా వలసిందిగా కాంగ్రెస్ నిజయం కోసం నిష్పక్షంగా కృషి చేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

న్యాయవాది శ్రీ రామమోహనరావు సూచనలుగా ప్రధానమంత్రి అభ్యర్థుల ఎన్నికలను ప్రకటించడంవల్ల పరిణామంలో కాంగ్రెస్ ఐక్యత, సౌభాగ్యాలు చెడిపోయాయన్నారు. అభ్యర్థుల పరిస్థితివల్ల సామాన్య ప్రజలకు ప్రయోజనం చేకూరిందనే ఇప్పుడు వారు ప్రశాంతంగా జీవించడానికే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి అవకాశం ఏర్పడిందని అన్నారు.

రవయిత శ్రీ పోతులూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి నియోజక వర్గంలోనూ ప్రచార విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యదర్శి శ్రీ కృష్ణంరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక గురించి, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం గురించి రాష్ట్రంలోని సాంస్కృతిక బృందాలు ప్రచారములు చేస్తాయని చెప్పారు.

ఈ సమావేశానికి హాజరైన వారిలో శ్రీయుతులు జి. వాసుదేవ్, అల్లాపుడ్డిగ్ పాషిద్, అల్లామా హాజిక్రెల్ పూర్, అహ్మద్ అబ్దుల్ జబ్బార్ పర్షాదు, జైస్వాల్ కె. తిరుపతి, మల్లారెడ్డి, అల్లాడ్‌హుగేస్ బాలాజీ, వెంకటరామారెడ్డి, నారాయణ రెడ్డి (ఎం. ఎల్. సి.) ఎస్. శ్రీనివాసరెడ్డి, టి. హనుమంతరెడ్డి, కృష్ణారావు కేసీ, మోహన్‌రావు, కుప్పర్ నరసిం బ్రస్సార్, ఎల్. ఎస్. నిజాము, డా. ఎస్. ఎస్. రెడ్డి, డా. కృష్ణమూర్తి, డా. మొయిద్దాబిద్ (వైద్యులు) పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పాలనలోనే అల్పసంఖ్యాక వర్గాలకు రక్షణ : రఘురామయ్య స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 25 : ఆంధ్రప్రదేశ్‌లో పేరుకు జనతాపార్టీదే కాని ప్రచారం జరుపుతున్నదంతా జనసంఘమేనని, జనసంఘం పెత్తనంతో ముస్లిములకు భద్రత లేదని, కాంగ్రెసు పాలనలో మాత్రమే వారికి పూర్తి అభ్యుదయం ఉందని, హైకరీఉద్దీన్ మహమ్మద్‌ఆలీ, ముస్లిలీగ్ కరీమ్, ఆజాద్, జాన్‌హెచ్‌పాస్టర్, ఫుల్టన్‌ఆల్‌ఖుమాట్ వంటి నాయకులు అనయాలను పురస్కరించుకుని ప్రతి ముస్లిం కాంగ్రెసుకు ఓటు చేయాలని కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నెల్లూరు రైలుస్టేషన్‌లో ముస్లిముల సభలో [illegible] చేశారు.

ముస్లిం వ్యక్తిగత పిర్యాదు ముస్లిం రాజ్యాలలోనే మాత్రమేకాదు ఇక్కడ భారత్‌లో ముస్లిములు కోరుకున్నదేనని మాట్లాడుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పాలన ఇస్తి తంగటం, ఉర్దూ అభివృద్ధికి పాటుపడటం గమనార్హమని అయన పేర్కొన్నారు.

ఈ సభకు ముస్లిం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మహమ్మద్‌హాజీపీర్ అధ్యక్షత వహించారు.

నెల్లూరు యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అన్నా పెంచలయ్యగారు వాయుజన్యాన్ యువజన కాంగ్రెసు కార్యకర్తలు ప్రతిగ్రామానికి వెళ్లి శ్రీ రఘురామయ్య అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ప్రచారం సాగిస్తున్నారు. గ్రామాలలో శ్రీ గంధం నెల్లి అప్పారావు, శ్రీ రఘురామయ్య అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ, ప్రచారం సాగిస్తున్నారు.

జిల్లా అంతటా చేయవలసిన ప్రచారాలను ముమ్మరం ఏర్పరచి కాంగ్రెసు ప్రచారం చేసి స్వతంత్రుడు, ఆంధ్రప్రదేశ్ పరిశీలకుడు పులిపాటి కార్యదర్శి శ్రీ కాపు కాంచనయ్యలు ప్రకటించారు. జిల్లాలో ఇరువురు సభ్యులు అత్యధిక మెజారిటీతో గెలవగలరని ఆయన అన్నారు.

కుప్పం యువజన కాంగ్రెస్ నాయకుని రాజీనామా

నెల్లూరు, ఫిబ్రవరి 25: కుప్పంలోనూ యువజనకాంగ్రెస్‌కార్యకర్తలు, న్యాయవాది శ్రీ ఎ. ఎస్. రామస్వామి నాయుడు నెల్లూరు జిల్లా యువజన కాంగ్రెస్ సంఘం అధ్యక్షునికి తాను రాజీనామా లేఖ పంపుతూ అధ్యక్షునికి కిచ్చిన లిస్టులో కొన్నిసంతకాలు జరగాయని కార్యదర్శి ఇచ్చారని, యువజన కాంగ్రెసుకు రాజీనామా చేస్తున్నానని చెప్పారు.

అదే విధంగా అభ్యర్థుల ఎన్నికలను ఎన్నికయినంతకు నిలబెట్టిన బస్సుం లాంటి కాంగ్రెస్ సంఘం సభ్యులు శ్రీయుతులు మల్రెడ్డి రాయుడు, టి. ఎన్. రామకృష్ణ రావుడు, టి. ఆర్. లక్ష్మయ్య కాంగ్రెసుకు రాజీనామా యిచ్చారు.

అభ్యర్థులలో సగం మంది స్వతంత్రులు : పోటీ ప్రధానంగా కాంగ్రెస్ జనతాలమధ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : లోకసభ ఎన్నికల్లో ప్రధాన పోటీదార్లుగా నిలబడ్డ, కాంగ్రెస్, జనతా పార్టీల మధ్యనే మారి నుంచి స్వతంత్ర అభ్యర్థులూ కీలక పాత్ర వహిస్తున్నారు. 1971 ఎన్నికల్లో మొత్తం స్వతంత్రుల సంఖ్య 1134 మాత్రమే ఉండగా ఈసారి అది 1222 అయింది.

ప్రస్తుత ఎన్నికల్లో 542 స్థానాలు మొత్తం 2439 నుంచి అభ్యర్థులున్నారు. అందు 1060 నుంచి కాంగ్రెసు, జనతా, సి. పి. ఐ. మార్క్సిస్టు పార్టీలకు చెందినవారు. 1971లో ఈ పార్టీల అభ్యర్థులు మొత్తం 1233 నుంచి ఉన్నారు. 7 పార్టీలుగా ఉంటేవారు పోటీలో అభ్యర్థులు 518 స్థానాలు మాత్రమే ఉండేవి. ప్రస్తుత జనతా అవిర్భావంతో కాంగ్రెసేతర అభ్యర్థుల పోటీలు తగ్గిపోయాయి.

ఈసారి ఎన్నికల్లో స్వాంతంత్ర పార్టీల, గుర్తింపబడని పార్టీలఅభ్యర్థుల

గంటల పంచాంగం

శ్రీ శుభ నామ సం. ఫాల్గున శు. అష్టమి:
1977వ సం. ఫిబ్రవరి 26 శనివారం
సూ. అస్తమయం రా.9.34, రోహిణి రా. 3.26
సూర్యోదయం సా. 6.27 మొదలు 8.15 వరకు

1977వ సం. ఫిబ్రవరి 27 ఆదివారం
అమి: శు. నవమి: రా. 11.42, మృగశిర: తె. 5.57, సూర్యోదయం: ఉ. 9.36 మొదలు 11.22 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938--1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొసంగిన
నరవర యుత్సియము తనగునంబునకగుదా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములు కెల్లన్
(సుమోహ రతనము)

శ్రీ శుభ నామ సం. ఫాల్గున శు. అష్టమి:
శనివారం

వనస్పతికి నూనె

—:o:—

భారతదేశంలో వనస్పతి ఒక ముఖ్యమయిన వంటపదార్థంగా పరిగణింపబడుతోంది. 1975లో దేశంలో సుమారు నాలుగున్నర లక్షల టన్నుల వనస్పతి తయారయింది. 1976లో ఉత్పత్తి అయిదున్నర లక్షల టన్నులకి కొంచెం తక్కువగా ఉంది. మార్చి 1977కి అంతం అయ్యే పన్నెండు నెలల కాలంలో వనస్పతి ఉత్పత్తి ఆరు లక్షల టన్నుల దాకా ఉండవచ్చునని అంచనా వెయ్యబడుతోంది ఉత్పత్తి ఇలాగ పెరుగుతున్నప్పటికి ఈ పదార్థం వెలలు తగ్గటంలేదు. మొత్తం మీద ఏర్పడిన నూనె కొరత దీనికికారణం అని చెప్పబడుతోంది. ప్రభుత్వం వారు ఇటీవల వనస్పతికి వాడే నూనెలో 75శాతం దిగుమతి అయినది ఉండాలని నిర్ణయించారు ఈ విధానం మార్చి ఒకటవతేదీకి అమలులోకి వస్తుంది ప్రస్తుతపు శాతం 50 ఉంది మార్చి మొదటి లేదీ నుంచి ప్రతి గింజనూనె వాడకం పదిహేను శాతమూ, కర్రి, పొద్దుతిరుగుడు పువ్వుగింజ నూనెల వాడకం పది శాతమూ ఉండాలని కూడా ప్రభుత్వంవారు నిర్ణయించారు మార్చి-ఏప్రిల్ నెలల్లో విదేశాల నుంచి నుంచి నూనె పెద్దఎత్తున వస్తుందని తెలుస్తోంది. ఫిబ్రవరిలో మాత్రమే పందొమ్మిది వేలటన్నుల నూనె బొంబాయిలో దిగవలసి ఉంది స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారు నూనె దిగుమతి, విల్వచేసే ఏర్పాట్లపట్ల ప్రత్యేకంగా శ్రద్ధతీసుకుంటున్నారుట. ఈ దిగుమతులు, ఏర్పాటు దేశంలో నూనెల ధరలు తగ్గటానికి తోడుపడవచ్చు దిగుమతుల మీద సుంకాలు కొన్ని తగ్గవచ్చు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ మొత్తం నాలుగు లక్షల టన్నుల వంట నూనె దిగుమతికి ఏర్పాటు చేసుకుంది వనస్పతి ధరల పెరుగటానికి ముఖ్యంగా వేరుశనగనూనె ధరలే కారణం అని తెలుస్తోంది. వేరుశనగ పంట ఈసారి ఎదురుచూసినంతలేదు. ఈ నూనె ధరలని అదుపులో పెట్టటానికి ప్రభుత్వం వారు తీసుకున్న చర్యలు ఆశించిన ఫలితాలని ఇవ్వలేదు. అవసరపట్ల పరిస్థితి కూడా బాగాలేదు. వంటనూనెల వెలలు కొంత అయినా నిలకడగా ఉండాలంటే కొన్ని వేల టన్నుల "బఫర్ స్టాక్" ఉండాలని నిపుణులు అంటున్నారు. ఏభై వేల టన్నుల నిల్వ అయినా ఉండటం మంచిదని చెప్పబడుతోంది విదేశాలలో వంట నూనెల ధరలు కూడా పెరుగుతూ వచ్చాయి. సగటు ధరలు టన్నుకు వంద డాలర్లవరకు పెరిగాయని తెలుస్తోంది. ధరల సంగతి ఇలాగ ఉండగా అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని మిసిసిపీనది నీరు గడ్డకట్టుకు పోవటంవలన సోయా చిక్కుడుకాయ నూనె దిగుమతులు ఆలస్యం కావచ్చునని చెప్పబడుతోంది. ఫిబ్రవరి నెలలో వనస్పతి ఉత్పత్తి ధరలకి ముప్పై అయిదువేల టన్నుల నూనె దొరికి ఉండాల్సింది. ఇందులో ఇరవై రెండు వేల అయిదు వందల టన్నులు మాత్రమే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఇవ్వగలిగింది మిగతాది మార్చిలో ఇవ్వబడవచ్చు. మార్చి అవసరాలు యాభై ఆరువేల టన్నులు ఉంటాయని అధికారులు అనుకుంటున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. కనుక ప్రభుత్వంవారు వనస్పతి విషయంలో మరింతశ్రద్ధ తీసుకొంటారని ఆసవచ్చు.

"ప్రగతి పథంలో కంప్యూటర్లు"

2

కంప్యూటరు పని చేసే పద్ధతిని చూస్తే దానికి, మానవుడుకూడా పోలికలు చాలా స్పష్టంగా కన్పిస్తాయి. మనము కన్ను ముక్కు మొదలైన ఇంద్రియాలద్వారా విషయాన్ని గ్రహించి మెదడులోకిపంపిస్తే, అది కూడా కొన్ని సాధనాల ద్వారా విషయాలను గుర్తించి, తంత్ర విభాగానికి అందిస్తుంది. మనము కాళ్ళు, చేతులు మొదలైన కొన్ని అవయవాల ద్వారా కొన్ని పనులను చేస్తున్నట్లే, అది కూడా మరి కొన్ని సాధనాల ద్వారా సమాధానాలను ముద్రించుట గ్రాఫులు గీయుట, కొన్ని యంత్రాలపై అజమాయిషీ మొదలగు అనేక పనులను చేయించ గల్గుతోంది. మనుషుని వలనే, దానికి గల జ్ఞానక శక్తిని ఉపయోగించుకొని, చేయవలసిన పనుల క్రమమును గుర్తుంచుకొనుట, ఇచ్చిన వివరాల పై ఆధారపడి, కొన్ని ఆలోచనలను చేసి, నిర్ణయాలను కూడ తీసికొన గల్గుట— దానికి మానవునితో గల అన్ని పోలికలలోను ప్రధానమైనది. ఊహించుటకు శక్యముకాని దాని వేగమును(1 సెకనుకు 10 లక్షల కూడికలను కంప్యూటరు చేయగలదు.) మానవుడు చేలకే పోయినప్పుడు, మనకు గల స్వతంత్ర భావాలు దానికి లేక పోవుటవే, మానవునికియంత్రాలపై గల అధికృత నిరాఘాటముగ కొనసాగుతూనే ఉంది నేటి శాస్త్రజ్ఞత తన స్వతంత్ర భావాలను కంప్యూటరుయొక్క వేగాన్ని, దాని జ్ఞానక శక్తిని జోడించుట ద్వారా విశ్వములోని రహస్యాలను తెలిసికొనుటకు ప్రయత్నమునను విజయవంతముగా కొనసాగించగల్గుచున్నాడు.

ఇటువంటి ఈ కంప్యూటర్లు నిలుచోగన్న పెంచి, దాన్మిమంకు శత్రువులుగా ప్రకటించి బాంబుల్ భారతదేశము వంటి పేద్దమాన దేశాలకు అవసరము అనే ఒక ప్రచారము చాలా తీవ్రముగా ఉంది. వాస్తవముగా ఆలోచిస్తే ఇందులో భ్రాంతే ఎక్కువ అని స్పష్టమవుతుంది. రెండు వందల సంవత్సరాలకు పూర్వము, మన దేశములో రహదారి ఇళ్ళు, నదులమీద లైన సాధనాలనేవాడేవారు. తారీలు, లైట్లు ప్రవేశించినపుడు కూడా నిరుద్యోగానికి సంబంధించి ఇటువంటి భయాందోళనలే వ్యక్తం చేశారు. కాని, గమల్లోని ముడి సరుకు, అనేక రకాల వంటలు, పర్యాటక సామగ్రులు మిగులు ప్రాంతాలనుంచి తరుగు ప్రాంతాలకు సరఫరా చేయుటలో సహాయపడి, దేశములో సమతుల్యతనికి ఆర్థికాభివృద్ధికి కారణమవుతున్నాయి. దీని ద్వారా అనేక మందికి ఉపాధి కల్పించబడుటే గాక, చాలా రంగాలలో దేశము ముందంజ వేయడానికి తోడ్పడుతున్నాయి. అట్లే, సరైన యోజన చేసి అవసరమున్నంత వరకు కంప్యూటర్లను వినియోగించుకుంటే మానవుడు కనీవినీ యెరుగని క్రొత్త క్రొత్త పంథాలలో అతనికి విజ్ఞానమే లగును గాని శత్రువు కాబోదు. ఇట్టి కంప్యూటర్లను మన దేశములో తయారు చేస్తున్న ఏకైక సంస్థ ఇ. సి. ఐ. ఎల్. (ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాదు)

ఈ కంప్యూటర్లు తీసికొనే విషయాలు అని ఇచ్చే సమాధానాలు తెలుగు, హిందీ మొదలైన దేశ భాషలలో ఉంటే సాధారణ భారతీయునకు సహితమూ అని సహాయం చేయగలిగినట్లు అవుతుంది. లేకుంటే ఇంగ్లీషు వచ్చే ఏ కొద్ది మందికి మాత్రమే సరిమితమవుతాయి. ఇప్పుడు కంప్యూటరు భాషలు కూడా, కొన్ని ముద్రగా పద్ధతులకూ సంబంధించిన వివరణ కొంచెం అవసరమని పిస్తుంది. కంప్యూటర్ల వలన కల్గిన ప్రయోజనములు సుస్పష్టముగా

(1) శాస్త్రీయ అవసరాలు
(2) వాణిజ్య అవసరాలు
(3) తత్కాల అవసరాలు

అని విభజించవచ్చును. ఈ అవసరాలను అనుగుణంగా కంప్యూటరును విస్తరూపాన్ని సమర్థవంతంగా పంపించడానికి కొన్ని "కంప్యూటరు భాషలు" ప్రవేశపెట్టబడ్డాయి. అందులో "శాస్త్రీయ అవసరాలను తీర్చేందుకు "ఫార్ట్రాన్" "ఆల్గాల్" మొదలైనవి, వాణిజ్య అవసరాలను తీర్చేందుకు "కోబాల్" "అర్.పి.జి." మొదలైనవి ప్రసిద్ధములు. కాని, కంప్యూటరుకు తనకు నియమింపబడిన పనులు తప్ప ఈ భాషలను అర్థము చేసికొనే శక్తి లేదు. అందుచే, కంప్యూటరును వాడుకొనే వారు వ్రాసే విషయాలు దానికి అర్థమయ్యేట్టు చేయడానికి, ఒక్కొక్క భాషకు ఒక్కొక్క "అనువాదిని"ని కంప్యూటరు సంస్థలు తయారు చేయిస్తాయి. దీనివలన కంప్యూటరు భాషలో వ్రాసిన విషయాలను కంప్యూటరుకు అర్థమయ్యే పనులోకి తర్జుమా చేసి, అప్పుడు కంప్యూటరు ద్వారా సమాధానాలను రాబట్టుతారు. ఈ తర్జుమా కూడా కంప్యూటరు సహాయంతోనే జరగడం అత్యాశ్చర్యకరమైన విషయము. ఒక్క "ఫార్ట్రాన్" భాషకు అనువాదిని తయారు చేయుటకు ఒకనికి సుమారు 16 సంవత్సరాలు (16 మనిషి సంవత్సరాలు పడుతుంది. (ఇంకా వుంది)

ఆర్. వి ఎస్ ఎస్. అవధానులు



సి.హెచ్. ప్రసాదరావు | ఆర్.వి ఎస్.ఎస్. అవధానులు | చంద్రప్రకాష్ | డా. ఎస్. వి. కోటేశ్వరరావు | డా. టి. ఆర్. శాస్త్రి | టి. వి. రమణమూర్తి

చిత్రవిచిత్రం

తల్లే చల్లని దైవము

"రాముని మించిన రాముడు" చిత్రాన్ని రామారావుగారిలో, "మహాత్ముడు" పర్ణచిత్రాన్ని

నాగేశ్వరరావు గారితో నిర్మించిన దర్శకుడు గోపీనాథ్ ఒక అమ్యుజ్మెంట్ చిత్రాన్ని తలపెట్టారు.

మురళీమోహన్.....ప్రభ ప్రధానపాత్రగా నటించే "తల్లే చల్లని దైవము" చిత్రానికి కథ, చిత్రానువాదం, దర్శకత్వం గోపీనాథ్ నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రానికి పద్మశ్రీ నారాయణరెడ్డి గారు రచించిన నాలుగు పాటలకు, చలపతి రావుగారు స్వరాలు సమకూర్చడం పూర్తయింది.

రాజేశ్వరీచిత్రా నిర్మించే ఓ కుటుంబ గాథా చిత్రంతో రాజబాబు, నాగేష్, అల్లు రామలింగయ్య, కె. వి. చలం, రమాప్రభ వంటి విభాషక ప్రముఖులు నటిస్తున్నారు.

ఏప్రిల్ నుంచి షూటింగు వుండగలదని తెలుస్తోంది.

- శ్రీనివాస్.

నక్షత్రఫలం

26 2 77 శనివారం
శక సం 1898 పిల్లున మాసం 7

మేషం : ప్రయోజనంగల పరికరయాత్ర మేల్పడతాయి. రావలసిన డబ్బు అందగలదు.

వృషభం : మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం అభిస్తుంది.

* మిథునం : మీరు ప్రయత్నపడినా, ఫలితం దక్కదు. మీ ప్రయత్నాలకి ఆటంకాలు రాగలవు.

* కర్కాటకం : అర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

* సింహం : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. సాటివారిలో గౌరవం బాగుంటుంది.

* కన్య : విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అనుకూలమైన సమాచారం అందగలదు.

* తుల : కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. అందోళనకు గురి కాగలరు.

* వృశ్చికం : భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది.

* ధనుస్సు : ఇతరుల నిమిత్తం శ్రమ పాలవుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

★ మకరం : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి.

కుంభం : మీ కార్యక్రమాలు అడ్డాపుడిగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు.

మీనం : వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

- మహేష్.

సంగ్రహ వార్తలు

తిరుపతి దొంగతనంలో నేరస్తుని అరెస్టు: సొమ్ము స్వాధీనం

తిరుపతి, ఫిబ్రవరి 25 : మదనపల్లి కొడంబాడలకు చెందిన నూతి నేరస్తుడు శ్రీ సుబ్బయ్యను తిరుపతి క్రైం డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. చెన్నకేశవులు అరెస్టు చేశారు. 74 వేల రూపాయల విలువగల వెండి, బంగారుపగలు అతని నుండి స్వాధీనపరచుకున్నారు.

గత నెల 27వ తేదీన మరొక నేరస్తుని లోద్దాటులో తిరుపతిలో యీ నేరస్తుడు ఒక నగల దుకాణం పగులగొట్టి 77 వేల రూపాయల విలువ గల వెండి బంగారు ఆభరణాలు అపహరించాడు.

తిరుపతి నేర పరిశోధక పోలీసువారు బాగా గాలింపు చేశారు. సుబ్బయ్యను మదనపల్లిలో అరెస్టు చేశారు. మూడు వేల రూపాయల విలువగల నగలను అమ్మబోవుతుండగా మరొక నేరస్తుని మదరాసులో యీ నెల నాలుగవ తేదీన అరెస్టు చేశారు. ఈ మొత్తంలో 77 వేల రూపాయల విలువగల సొమ్ము దొరికింది.

జస్టిస్ ఇన్‌స్పెక్టర్లు శ్రీమహమ్మదు హనీఫ్, శ్రీ శ్యామరాజు, శ్రీ వెంగయ్యలు కేసు దర్యాప్తు చేశారు.

తిరుపతి పట్టణంలో రాత్రులందు పోలీసు గస్తీ బందోబస్తుగా ఉంది. (స్వ.వి.)

కాకినాడ రేవుల నుంచి రు 4 కోట్ల సరకు ఎగుమతి

కాకినాడ, ఫిబ్రవరి 25: 76 డిసెంబరునెలలో కాకినాడ రెవుల్నుంచి రు. రు. 41007494 ల విలువయిన 50,456మెట్రిక్ టన్నుల సరకు ఎగుమతి అయింది.

నెల్లూరు జిల్లా గంధాలయ సంస్థకు సభ్యుల ఎన్నిక

వెంకటగిరి, ఫిబ్రవరి 25 : నెల్లూరుజిల్లా గంధాలయ సంస్థకు ఉదయగిరి తాలూకా నుండి చోడేళ్ళి సర్పంచి శ్రీ పి. నారాయణ రెడ్డి సభ్యునిగా ఎన్నికయ్యారు. విస్తరణాధికారి శ్రీ వి. వెంకట్రామయ్య ఎన్నిక నిర్వహించారు.

వెంకటగిరి తాలూకా నుంచి గొట్టిపాడు సర్పంచి శ్రీ పుష్పం పుస్తానునాయుడు కూడా జిల్లా గ్రంథాలయ సంస్థకు సభ్యునిగా ఎన్నికయ్యారు.

విస్తరణాధికారి శ్రీ టి. శ్రీరాములు ఎన్నికను నిర్వహించారు. (స్వ. వి)

* * *

గూడూరులో స్వయం ఉపాధి సహకార సంఘం జాబ్ షెడ్యూలింగ్ కేంద్రానికి సిండికేట్ బ్యాంకు రు 4 వేల రుణాన్ని మంజూరు చేసింది. ఇంత వరకు రు 15 లక్షలు రుణాలను మంజూరు చేసినట్లు బాంకు మేనేజరు శ్రీ కృష్ణమూర్తి తెలిపారు.

* * *

గూడూరు వ్యవసాయాభివృద్ధి బాంకు పాలకవర్గ కాలపరిమితిని జూన్ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు చేశారు.

* * *

కోట సమితిలోని బలిరెడ్డిపాళెం, కేవనరం, బుచ్చెనం, కల్లూరు, పాలేడు గ్రామాల్లో టెలిగ్రాఫ్ సౌకర్యంతో కూడిన టెలిఫోన్ పబ్లిక్‌కాల్ ఆఫీసులు మంజూరు అయ్యాయి.

పిడ్డపరం గ్రామంలో కూడా పబ్లిక్ కాల్ ఆఫీసు మంజూరు అయినట్లు తెలుస్తోంది.

విజయవాడలో మినీకథల పోటీ

విజయవాడ, ఫిబ్రవరి 25: విజయవాడలోని సాహితీ కల్పన అనే సంస్థ యువరచయితలను ప్రోత్సహించడానికి మినీకథల పోటీని నిర్వహిస్తోంది. కథను పాప టాపు కాగితం మీద ఒక వైపు మాత్రమే వ్రాయవలసి వుంటుంది. అట్టి కథలన్నింటిలో అత్యుత్తమ పరిస్థితి నివ్వబడిన నవీనాలను వెలికితీస్తూ ఉన్న సర్వాయిగు క్రమబద్ధీకరణ అవుతుందన్నారు. అత్యుత్తమ పరిస్థితితో కొంత మంది రచయితలు బహుమతులు గురయారన్నారు.

25 సూత్రాల కార్యక్రమం అమలు వల్ల చెప్పుకోతగిన ఫలితాలు కలిగాయి. కాంగ్రెసు పెద్ద మేధావులతో ఇలుసాంది ప్రభుత్వము నిర్వాయి చేయగలదన్న విశ్వాసాన్ని వ్యక్తపరచారు. (స్వ.వి)

సుందర కనకారావు ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 25 : ఎన్నికల పార్టీ ప్రముఖ నెహరులెట్టి పరిలో జరుగుతూన్నాయి. కంగన మంత్రి, కాకినాడ్యుడు శ్రీ దమ్మాలపాటి రామారావు పక్కనా ఏ కార్యక్రమంలోను పాల్గొనకపోయినందుకుగాను కాంగ్రెసు సభ్యుడు విజయవాడ రామ అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేయడానికి నిరాకరించినట్లు శ్రీ సుందర కనకారావు నిన్న ఒక ప్రకటనలో వెలువరించారు.

ఛారిత్ చేసిన సమాజ (పాలిస్) లిమిటెడ్ కు చెందిన రామారావు, సుబ్బణ నాయుడు బ్రాహ్మణ సంఘం కార్యదర్శి శ్రీ విప్పర్తి నారాయణరావులు ప్రకటనలు చేస్తూ, శ్రీ సుందర కనకారావు నిండు దీక్షను విరమించి కాంగ్రెసు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

తాత్కాలిక సివిల్ అసిస్టెంట్ సర్జనుల అభ్యర్థన

గుంటూరు, ఫిబ్రవరి 25 : జిల్లాకు సి. మధుసూదనరావు అధ్యక్షతను మెడికల్ స్కూల్ హాలులో జరిగిన రాష్ట్ర తాత్కాలిక సివిల్ అసిస్టెంట్ సర్జనుల సభలో తాత్కాలిక సర్వీసులో వున్న సివిల్ అసిస్టెంటు సర్జనులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి వారి, ఉద్యోగాలను క్రమబద్ధం చెయ్యవలసిందని పరీక్షలకు వారిని ప్రత్యేక వర్గంగా పరిగణించవలసిందని, 1975 నవంబరు 11వ తేదీన జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వులు ఈయవ్వ హామీలో పేర్కొనబడినదానా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ఆమోదింపబడింది.

రాష్ట్ర జనరల్ సర్జరీ సమితి కన్వీనర్ డా. కె. కోటేశ్వరరావు నిర్వహించబడిన పరీక్షల ఫలితాలు ప్రకటించాలని కూడా సభవారు కోరారు కన్వీనరు డాక్టరు రామ స్వాగతం చెప్పారు.

ఘటనాల వర్ధంతి

తెనాలి, ఫిబ్రవరి 25: కళాప్రపూర్ణ అధ్యక్షత్యంలో ఘంటసాల తృతీయ వర్ధంతి సభ జరిగింది. డా. సి. పి. శెట్టి అధ్యక్షత వహించారు. శ్రీ వి. చంద్రశేఖరరావు, ఎం. రాజబాబు, డి. పాపారావు, సి. వి. రమణ, కె. హరినాథ్, బి. పార్థసారథి, ఎం. కొండారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

కుత్తం /గ్రామంలో యువ జనతా శాఖ

సింగపేట, ఫిబ్రవరి 25 : జనతాపార్టీ యువజన విభాగంవారి ఫిబ్రవరి ఆరవతేదీన శ్రీకాకుళం జిల్లాలోని సింగపేట తాలూకా కుత్తం గ్రామంలో సింగపేట పట్టణ యువజనరాష్ట్ర కార్యదర్శి శ్రీ మాడుగుల రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఏర్పాటయింది. గ్రామశాఖ అధ్యక్షుడుగా శ్రీ పాట్రి జాబకీ రావు—ఉపాధ్యక్షుడుగా శ్రీ కింకుమూరిస్వామి, కార్యదర్శిగా శ్రీ దివ్వెలఅప్పన్న, సంయుక్త కార్యదర్శిగా శ్రీ కె. జగదీశ్వరరావు, కోశాధికారిగా శ్రీ గురుసాధం— కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా శ్రీలు రుల పేరిక కృష్ణారావు కె. శాంతారావు, టి. నారాయణరావు, కుత్తము చంద్రయ్య, గుడిమాబత్తేశ్వరరావు, దొప్పి మోహనరావు, తెప్పల అప్పన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్దార్ అప్పన్న విజయానికి సర్వశక్తులతో కృషి చేస్తామని యువజన విభాగం శపథం చేసింది.

ఎన్నికలలో ఇదే ఆఖరిసారి పోటీ !

గన్నవరం, ఫిబ్రవరి 25: ఎన్నికలలోపోటీ చేయడం ఇదే ఆఖరిసారి అని శ్రీ సూరగంటి లక్ష్మీనరసిం సభలో చెప్పిన దాన్ని పురస్కరించుకొని ఆంధ్రపత్రిక విలేకరి అడుగగా, తాను 1936లో రాజకీయ రంగంలో ప్రవేశించి డి. సి. సి. ప్రెసిడెంట్‌గా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఇంకెన్నో పదవులు నిర్వహించానని, ఏ పదవీ కాలాని కృషి చేసుకుంటానే వచ్చాయని, ఎన్నికలలో పోటీ చేయడం యిదే. ఆఖరి దఫా అని, ఇప్పుడు కూడా పార్టిమెంటు సభ్యుడు మినహా మరే పదవీ ఆశించడని, శాసనసభ పదవి, కాంగ్రెస్ కార్యకర్తగా పని చేయదలచుకున్నానని శ్రీ అంకినీడు అన్నారు.

అత్యవసర పరిస్థితి విధింపు: శ్రీ పార్థసారథి సమర్థన

కడప, ఫిబ్రవరి 25: కొన్ని పార్టీలవారు కొందరు వ్యక్తులు దుష్ప్రచారానికి పూనుకొన్నారని, ఎన్నికయిన ప్రజాప్రతినిధులను అన్న తమ పార్టీలను విదేశీయులనిండిగా వర్తిడి తెస్తారని, ప్రజాస్వామ్యాన్ని కూలత్రోయడానికి ఒడిగట్టారని రాజంపేట పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. వి. పార్థసారథి కడపలో విలేకరులతో అన్నారు.

ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికలు జరగవని, ఆమెకు ప్రజల్లో మద్దతు లేదని ప్రతిపక్షాలవారు ప్రచారం చేస్తున్నారని, ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నంతకాలం

వివిధ పార్టీల తరఫున లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య వివరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 : రాష్ట్రాలలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోను లోక్‌సభకు జరగనున్న ఎన్నికలలో వివిధ పార్టీల అభ్యర్థుల సంఖ్య వివరాలు :—

క్ర.సం.	రాష్ట్రాలు	కాం.	జనతా	సి.పి.ఎం.	సి.పి.ఐ.	మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీలు	స్వతంత్ర అభ్యర్థులు	ఇతరులు	మొత్తం
		1	2	3	4	5	6	7	8	9
1.	ఆంధ్రప్రదేశ్	42	42	37	10	6	—	3	67	165
2.	అస్సాం	14	14	11	2	1	—	3	9	40
3.	బీహార్	54	54	52	22	2	2	22	186	340
4.	గుజరాత్	26	26	26	—	—	—	—	60	112
5.	హర్యానా	10	9	10	2	1	1(ఎఫ్.బి.)	3	24	50
6.	హిమాచల్‌ప్రదేశ్	4	4	4	1	1	—	—	4	14
7.	జమ్మూ కాశ్మీర్	6	3	3	—	—	3(జె.కె.ఎన్)		20	29
8.	కర్ణాటక	28	28	28	3	—	—	2	37	98
9.	కేరళ	20	11	3	4	9	2(సంయు.ఎల్) 2(కె.ఇ.పి) 3(కె.ఇ.పి.పిళ్ళై గ్రూపు) 1(ఆర్.ఎస్.పి.) 2(సం.యు.ఎల్.ఒ)	1	25	63
10.	మధ్యప్రదేశ్	40	38	39	3	—	—	1	71	152
11.	మహారాష్ట్ర	48	48	30	4	3	6(పి.డబ్ల్యు.పి)	7	113	211
12	మణిపూర్	2	2	2	2	—	2(సిఎల్.పి)	—	3	11
13.	మేఘాలయ	2	2	—	—	—	—	—	5	7
14.	నాగాలాండ్	1	1	—	—	—	1.యు.డి.ఎఫ్	—	—	2
15.	ఒరిస్సా	21	20	20	5	1	—	3	12	61
16.	పంజాబ్	13	13	3	3	1	9(ఎస్.ఎ.డి)	5	45	79
17.	రాజస్థాన్	25	25	25	3	2	—	1	46	102
18.	సిక్కిమ్	1	1	—	—	—	—	—	—	1
			పోటీలేదు							
19.	తమిళనాడు	39	15	18	3	2	19డి.ఎం.కె.	2	116	195
				(ఐ.ఎన్.సి.ఒ)			20ఎ.డి.ఎం.కె.			
20.	త్రిపుర	2	2	—	1	2	—	2	1	8
21.	ఉత్తరప్రదేశ్	85	85	85	13	2	1	7	250	443
22.	పశ్చిమ బెంగాల్	42	34	15	8	20	—	14	80	171
	కేంద్రపాలిత ప్రాంతాలు :									
23	అండమాన్ నికోబార్	1	1	—	—	—	—	—	1	2
24.	అరుణాచల్‌ప్రదేశ్	2	2	—	—	—	—	—	2	4
			(1 పోటీ లేకుండా)							
25.	చండీగఢ్	1	1	1	1	—	—	—	7	10
26.	దాద్ర, నాగర్ హవేలి	1	1	1	—	—	—	—	1	3
27	ఢిల్లీ	7	7	7	1	—	—	2	24	41
28.	గోవా దామన్ దయ్యూ	2	2	2	—	—	2సం.ఎ.జ.	—	9	15
29.	లక్షద్వీపం	1	1	—	—	—	—	—	1	2
30.	మిజోరమ్	1	1	—	—	—	—	2	1	4
31	పుదుచ్చేరి	1	—	1	—	—	1ఎ.డి.ఎం.కె.	—	2	4
				(ఐ.ఎన్.సి.ఒ)						
		542	493	404	91	53	77	80	1222	2439
				19(ఐ.ఎన్.సి.ఒ)						

భిన్నతత్త్వాలుగల సంస్థ ఎంతవరకు ప్రజాసమస్యల పరిష్కరిస్తుంది: శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రశ్న

బారువా వివరణ

(1వ పేజీ తరువాయి)

టాయి. వాటిని అమలు పరచడానికి ప్రయత్నిస్తాయి. కాని ఈ అన్ని మితవాదపార్టీలు ఒక రాజకీయ పార్టీగా ఏర్పడ్డాయి. తమకు అతివాద లమంటూ ప్రచారం మొదలు పెట్టాయి. జనతాపార్టీలోని పార్టీలు తమ్ము కార్యక్రమాలతో ఒకటి రెండు పోటీగా వ్యవహరించవచ్చు. అందువల్ల ఈ జనతా పార్టీకి ఒక రాజకీయ పార్టీకి వుండవలసిన మర్యాదల లక్షణాలు ఉన్నా దేశప్రయోజనాలే భారత ప్రజల ఆమోదాన్ని పొందగలదనిగాని నేను భావించడంలేదు.

హిట్లరే జర్మనీ అని, జర్మనీయే హిట్లరు అని రుడాల్ఫ్‌హెస్ చెప్పినదాన్ని నేను ఇందిరా గాంధీపై చేసిన వ్యాఖ్యానంతో పోల్చి జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్ ఒక ప్రకటన చేశారు. ఇలాంటి విషయాలలో పోలికలు వుండవచ్చు.

కాని శ్రీమతి ఇందిరాగాంధి వాదు కర్తృత్వం చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో కూల్చి గద్దె దింపడానికి ప్రయత్నించిన సమయం ఇది. ప్రజా భీష్టాన్ని అణచి వేయాలని పిరికిపందలు ప్రయత్నిస్తారు. అందువల్ల నేను ఇందిరతో నేను 'ఇందిరదే' అంటేయా, ఇండియాయే -ఇందిర అంటూ వ్యాఖ్యానించాను. మనదేశంలో ప్రజాస్వామ్య శక్తులు ఇందిరాగాంధి ప్రసక్తగా వున్నది.

ప్రజాస్వామ్య కాంగ్రెసువారు పార్టీ పిలుపుకందలేదు. కాని వ్యక్తిగత రాజకీయాలతో కాంగ్రెసువారు పోటీచేస్తున్నారు.

కాంగ్రెసు ప్రజాస్వామ్య సంప్రదాయాలు తప్పకుండా పాటిస్తుందని శ్రీ జగజీవన్‌రామ్, పార్టీ అధ్యక్షుడు నాయకులు అంటున్నారు.

యు. పి. ముఖ్యమంత్రిగా శ్రీ హేమవతీనందన్ బహుగుణను అలాగే మంచి అభ్యర్థి చేయడం కొరకు ఉత్తరిస్తు చేశారు.

బిహార్‌లో ప్రజలకు నమ్మకం కలిగించే అభ్యర్థులను పార్టీలు ఎంపిక చేయడం జరిగింది. అక్కడ ముఖ్యమంత్రిగా శ్రీ జగన్నాథ్ మిశ్రా అభ్యర్థిత్వం ఉపసంహరించుకున్నారు. ఆయన ఎన్నికల ప్రచారం చేయడం లేదు. ఆయన ఎన్నికల ప్రచారం ఆపివేయడం జరిగింది

గుప్త రోగములకు
ఉచిత నిజవైద్యం

పాత్ర (నపుంసకత్వం, శీఘ్ర స్కలనము, లైంగిక బలహీనత మొ. గుప్తరోగములకు)
శ్రీ డా॥ ఎం. ఎన్ రాజ్‌పుత్,
[Govt. Regd.] ఆయుర్వేద అవార్డు సంప్రదించండి. సమయం బయోనిక్స్, సరి క్రిక్ నిమిషం లో నిశ్చిత చేయబడును.
ఉ. 9.00 నుండి 1.00 వరకు & సా. 4.00 నుండి 9.00 వరకు.
జగ్‌జీత్ డిస్పెన్సరీ
దేవేశ్వర్ లాడ్జ్, స్టేషన్ రోడ్, సికింద్రాబాద్.

రాజమండ్రి (రోడ్డుదాకా మోటారు)లో
27.2.77 ఆదివారం 10.30 గంటలకు
"అల్లి తొచ్చాడు"
[తెలుగు]
రాజశ్రీ, రాజబాబు, బుచ్చిబాబు మొ.

కృష్ణా సినిమా (మచిలీపట్నం)లో
27.2.77 ఆదివారం ఉ. 10.15 గం.
అంతులేని కథ
(తెలుగు)
కమలహాసన్, శరత్‌బాబు, శ్రీదేవి, జయసుధ మొ.

మూడు అత్యద్భుత
అత్తవారిల్లు
తప్పక చూడండి!
నాగేశ్వరరావు సుజాత
సుజాత సుప్రభాత్ పిక్చర్స్ నిర్మాణం
నవయుగ

2వ శుక్రవారం సినిమా వారం
బుధం (సూపర్బు) లో
కృష్ణం, విజయనిర్మల, జగ్గయ్య నటించిన
దేవుడే గెలిచాడు
(తెలుగు - కలర్)
—చిత్రశ్రీ ఫిలింస్ విజయ
త్రూ సాయి ఎంటర్‌ప్రైజెస్

బైరాగ్ వింతలు!
*4 సంవత్సరాల 4 నెలలు కృషి
*కోటిరూపాయలకుపైగా ఖర్చు
*350 రాళ్ళ కలర్ సెమిటిక్ వాడకం
*పదిరీలిమూలకు సరిపడే 508 కాపీట్లు సరి...
*ఈ చిత్రం నార్మల్‌లో 7 సూపర్ చిత్రాలకు ఎదురుచిచింది.....
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
ఆంధ్రా: శ్రీవెంకటదుర్గా పిక్చర్స్
రిలీజ్: గోకుల్ ఫిల్మ్స్



వేలాదిగా సభ్యులు రు. 2,50,000 నుంచి రు. 500 వరకు
గుజరాత్ సేవింగ్స్‌లో గెలుచుకొన్నారు.
మా బాలాజీ గ్రూపులో చేరితే మీరు కూడా గెలవవచ్చు. సభ్యులు ఎటువంటి శ్రమ లేకుండానే చెప్పుకో దగ్గుకున్నారు. ఆంధ్రా బ్యాంకు గిఫ్ట్ ఎ బాండ్ కానైనా లేక గుజరాత్ సేవింగ్స్ కానైనా రు. 23/- చెల్లించి రు. 2,00,000 రు. 1,00,000 లేదా రు. 61,000 ఇవ్వ బహుమతులలో ఏవైనా గెలవండి.

విజేతలలో మీరు కొందరు
ఇంకా యితర వివరాలకు గుజరాత్ సేవింగ్స్‌ను సంప్రదించండి / లేదా వ్రాయండి :

గుజరాత్ సేవింగ్స్
(ఏ. పి.) విజయవాడ ప్రాంతం బ్రాంచీలు
★ మెయిన్ : కోటవారివీధి, సీనియర్ రోడ్డు, గాంధీనగర్, విజయవాడ-3
బ్రాంచీలు: 6-22 స్టేషన్ రోడ్డు విశాఖపట్నం-530004 ★ డాక్టర్ సుబేదార్ చిక్ పైన గుండిపాక్ నిజామాబాద్ ★ 4-8-27 పాతబస్తీ మహబూబ్‌నగర్ ★ 1-6-51 మార్కెట్ రోడ్డు జోత్యాల్ కరీంనగర్ జిల్లా ★ అశోక్ లాడ్జి బిల్డింగ్స్ హనుమకొండ వారంగల్ జిల్లా. ★ గుజరాత్ సేవింగ్స్ (మెయిన్) పెంటా రామచంద్రరావు బిల్డింగ్, మెయిన్ రోడ్ కాకినాడ (తూ. గో. జిల్లా).

యువజన కాంగ్రెస్‌కు రాజీనామాలు

[స్వకీయ విలేఖరి]

చుండూరు, ఫిబ్రవరి 25 : కూలేరు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. వెంకటరమణ తన యువజనులతో నేడు పార్టీకి రాజీనామా ఇచ్చారు. అనంతపురం నియోజక వర్గం నుంచి లోక్‌సభకు జనతాపార్టీ అభ్యర్థిగా నేడే చేస్తున్న రిటైర్డు జడ్జి శ్రీ డి. దారా యువజనులకు బహిరంగ ఆయన తరపు ఎన్నికల ప్రచారం జరపాలని పిలుపు ఇచ్చారు.

శింగనమల సమితి యువజన కాంగ్రెస్ కార్యదర్శి

శింగనమల సమితి యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సి. రామకృష్ణారెడ్డి పార్టీకి రాజీనామా ఇచ్చి జనతాపార్టీలో చేరారు. అంతేకాక శింగనమలలో జనతాపార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి అక్కడ పార్టీ అభ్యర్థి శ్రీ నారాయణస్వామి తరపున ప్రచారంచేస్తున్నారు.

గుత్తి తాలూకా కొనకండ్లలో శ్రీ సి. మోహన్‌దాస్ అధ్యక్షుడు జనతాపార్టీ ఏర్పాటైంది. శ్రీ చెన్నబసప్ప ఉపాధ్యక్షుడుగా శ్రీ సి. పుల్లయ్య కార్యదర్శిగా నియోజకవర్గ బ్యూరో. శ్రీ సి. రామయ్యయులు కోశాధికారిగా వ్యవహరిస్తున్నారు. మరో నలుగురు కార్యవర్గ సభ్యులుగా నిర్మలమైనారు.

పరంధామ యువజన కాంగ్రెస్‌కు రాజీనామా ఇచ్చినవారు. వీరితోపాటు పలు యువజనులు కూడా పార్టీకి రాజీనామా ఇచ్చి జనతాపార్టీ అభ్యర్థి శ్రీ నారాయణస్వామిని బలపరచ నిర్ణయించినట్లు తెలియచేస్తున్నారు.

శ్రీ మేడా సుబ్బయ్యశెట్టి నిర్ణయం

అనంతపురం మాజీ మునిసిపల్ చైర్మన్ శానమండలి మాజీ సభ్యుడు, ప్రముఖ వ్యాపారస్తుడు శ్రీ మేడా సుబ్బయ్యశెట్టి తాము జనతాపార్టీకి సహకారం చేస్తున్నట్లు ప్రకటించారు.

కాంగ్రెసులో ఒక స్వతంత్రుని చేరిక

హర్యానా, ఫిబ్రవరి 25: చరణ్‌దాస్ అనే ఒక శాసన సభ్యుడు హర్యానా ముఖ్యమంత్రి సమక్షంలో ఒక విలేఖర్ల సమావేశంలో కాంగ్రెసులో చేరుతున్నట్లు నిన్న ప్రకటించారు. ఆయన కైథాల్ ప్రతినిధి.

కాంగ్రెసు వల్లనే సుస్థిరత సాధ్యమని తనకు నమ్మకం కల్గిందన్నారాయన.

విజయవాడలో ఎగ్జిబిషన్

విజయవాడ, ఫిబ్రవరి 25 : ఈ సాయంత్రం ఇక్కడ ప్రారంభమవుతున్న వ్యవసాయ, పారిశ్రామిక ప్రదర్శన ఏప్రిల్ 5వ తేదీవరకు అంటే 40 రోజులపాటు జరుగుతుంది. 700 స్టాల్సు ఈ ప్రదర్శనలో వుంటున్నాయి. గత నిడారి 520 స్టాల్సు మాత్రమే ఉన్నాయి.

ప్రదర్శన నిర్వాహక సంఘంవారు 60వేల రూపాయల ఖర్చుతో మినీ రైలును కొనుగోలు చేశారు. ఈ రైలుకు ఆరుబోగీలు వుంటాయి. గంటకు ఇది 0.6 కిలో మీటర్ల వేగంతో ప్రయాణం చేస్తుంది. ఈ ఏడాది ప్రదర్శనలో ఇది ప్రత్యేక ఆకర్షణగా వుంటుంది. మూడు వేల మంది క్రీడాకారులు క్రీడలను తిలకించడానికి వీలుగా ఒక క్రీడా ప్రాంగణాన్ని కూడా నిర్మించారు.

లయన్ సంస్థ సంస్థవారు పెద్ద ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. ఆహార సంస్థవారి విభాగంకూడా ఏర్పాటవుతోంది. పశువుల ప్రదర్శన, కోళ్ల ప్రదర్శన, తునక ప్రదర్శన కూడా ఉన్నాయి.

పారిశ్రామిక, వ్యవసాయ ప్రదర్శన విశేషాలను ప్రదర్శన సంఘం కార్యదర్శి శ్రీచలసాని దత్ నిన్న పత్రికల వారికి తెలియ చేశారు.

Edison

SOLAR ELECTRIC TRADING CO.
511, LOHAR CHAWL, BOMBAY-2 ■ TEL: 310829

రాజమండ్రి (టి. నగర్) థియేటర్లో
27-2-77 ఆదివారం ఉ. 11.00 గం.
"సెలవులో"
[తెలుగు—కలర్]
ఏ. నాగేశ్వరరావు, జయశ్రీ మొ.

పెళ్లి కొడుకులకు కావలసిన
అన్ని వస్త్రములు లభించును...

నేటినుండి మీ సీట్లు ముందుగా
రిజర్వుచేసుకోండి.
4-3-77 నుండి గొప్ప విడుదల
శుభలేఖ టాకీసు A/C థియేటరులో
రోజు 4 ఆటలు

జయప్రద, చంద్రమోహన్ నటించిన
సిరిసిరిమువ్వ తెలుగు—కలర్
దర్శకత్వం: కె. విశ్వనాథ్, బి. ఎస్‌సి.
– Seven Hills Prestigeous Release

మహనీయులు
డా. డి. వెంకటపతిరావుగార్కి
కొలదికాలంలో మీయా మహాత్మ్యంలో చిన్న పనివానిని సహితం: పేరుతో పిలవడమే గాక మా కష్టాన్ని గమనించి మమ్మాదరించిన మిమ్ము భగవంతుడు యింత తొందరలో మాకు లేకుండా చేస్తాడని కలనైనా వూహించలేదు. సదా మాహృదయాలో నిండివున్న
మీ - స్టాఫ్,
లిటిల్ కృష్ణా థియేటర్
గుంటూరు.

బోంబే డైయింగ్

అత్యద్భుత తగ్గింపు అమ్మకం

20%

తగ్గింపు

టవల్సు, ఫర్నిషింగ్సు, సూటింగులు, డ్రెస్ ప్రింట్సు, సూట్ సూటింగులు, డెనిమ్స్, కేంబ్రిక్స్, లాన్స్, పిప్లిన్సు, వీల్సు, లాంగ్‌క్లాత్, కేస్‌మెంట్ అండ్ డమాస్క్.

16%

తగ్గింపు

పోలియెస్టర్ షర్టింగులు & సూటింగులు.

ఇప్పుడే కొనండి. శ్రేష్ఠమైన బెడ్‌షీట్లు, మరియు దిండు కవరులకు తప్ప మిగిలినవాటికి గొప్ప తగ్గింపు రేటు లాభమును పొందండి.

ఆమోదింపబడిన టోకు వర్తకులు:

జూలూరి వీరేశలింగం మర్చియిల్ కార్పొరేషన్

జూలూరిమాన్షన్, జనరల్ బజార్, సికింద్రాబాద్,
ఫోన్ : 72333, 72310.

ఈ క్రింది మా రిటైల్ షాపులకు దయచేయండి :—

★అన్నపూర్ణ, చిక్కడపల్లి, హైదరాబాద్, ఫోన్ : 62146 ★పటేల్‌చంద్‌లాల్‌మసీదు, కోఠి, హైదరాబాద్, ఫోన్ : 45394. ★కుందన్స్, లక్డికాపూల్, హైదరాబాద్, ఫోన్ : 37555 ★మిలన్ బషీర్‌బాగ్, హైదరాబాద్—, ఫోన్ : 38058 ★మురళీ రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, ఫోన్ : 77933 ★పుష్పాంజలి, బిలాల్‌రోడ్, హైదరాబాద్, ★టిగోటాన్, పాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్ : ఫోన్ 53137 ★లక్ష్మీ సుబాష్ రోడ్, అనంతపూరు, పూర్ణచంద్ర, పై. వి. పీఠి, కడప, ఫోన్ : 2459 ★మీనా మెయిన్ రోడ్, హనుమకొండ, ఫోన్ : 7348 ★జనత, మెయిన్‌బజారు, హిందూపూర్, ఫోన్ : 124, ★తిరుమల, బ్లాక్‌టవర్‌దగ్గిర, జగిత్యాల ఫోన్ : 16, ★కల్పనా ప్రకాశంరోడ్, ఖమ్మం, ఫోన్ : 343 ★అనర్కలి, టవర్‌రోడ్, కరీంనగర్, ఫోన్ : 630, ★పద్మ 18—38, నెహ్రూరోడ్, కర్నూలు. ★శ్రీలక్ష్మి, స్టేషన్‌రోడ్, కొత్తగూడెం, ఫోన్ : 132 ★కల్పలత, 13వ మునిసిపల్ బ్లాక్, మహబూబ్‌నగర్, ★[illegible] నివాస, ప్రకాశం బజారు, నల్గొండ ఫోన్ : 140 ★ఇండియా, జమాల్ రోడ్, నిజామాబాద్, ఫోన్ : 1134, ★వెంకటేశ్, మెయిన్ బజారు, సూర్యాపేట, ఫోన్ : 208, ★జెన్‌టెక్స్, పోలీపిఠి, తిరుపతి ఫోన్ : 2102, ★రామ్ టెక్స్, మెయిన్ బజార్, బెల్లంపల్లి.

B. A.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

నేడే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం
....ఈదిగువ కేంద్రములలో.....
విజయవాడ — కనకదుర్గ
విశాఖపట్నం — పూర్ణ
మచిలీపట్నం — మినర్వా టాకీస్
కాకినాడ — లక్ష్మి టాకీస్
నరసాపురం — సర్వేశ్వరి టాకీస్
నిడదవోలు — మల్లీశ్వరి టాకీస్
త్వరలో:
గుంటూరు, నెల్లూరు, హైదరాబాద్
వివరములకు: శ్రీదేవి పిక్చర్స్
గాంధీనగర్, విజయవాడ — 3
ఫోన్ : 76480

కోనజగ్గారావు సమర్పించు.... శ్రీ వెంకటలక్ష్మీ పిక్చర్సువారి..
మోహినీ విజయము
నిర్మాత తిరుమలశెట్టి జగ్గారావు...
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ...పిళ్లారిశెట్టి జియదామారావు



ఫొటోగ్రఫీ, నిర్వహణం.. N.S. వర్మ
రచన: దాశరథి, శ్రీ. డా. కు. వేటూరి, గోపాల్.
సంగీతం: గాలిపెంచలరావు, చాంద్.
ఎడిటింగ్: సుందరం, కళ: రామారావు, గులాబీ...